# పత్రపుష్పము

నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి అల్లారుముద్దుపిల్లలు, సదా విశ్వ కల్యాణ సేవలో ఉపస్థితులై శివ భోలానాధుడైన బాబాను సంతోషపరచి సర్వ వరదానాలతో తమ ఒడిని నింపుకునేవారైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదురుల ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతితోపాటు 80వ వజ్రతుల్య శివజయంతి సో గీతా జయంతికి మీకందరికీ చాలా చాలా హృదయపూర్వక అభినందనలు.

మీరందరూ భిన్న-భిన్న సేవా కార్యక్రమాలద్వారా మన ప్రియమైన భోలానాధ తండ్రిని ప్రత్యక్షము చేసే సేవలనైతే సదా చేస్తూ ఉండవచ్చు. శివబాబా గత 80 సంవత్సరాలనుండి గుప్తరీతిలో తన సాకార మరియు అవ్యక్త పాత్రద్వారా నిరంతరమూ పిల్లలైన మనకు ఎంతగా అలౌకిక పాలన చేస్తున్నారు! పిల్లలుకూడా బాబా సమానంగా అయ్యి తమ దివ్య నడవడిక మరియు ముఖముద్వారా విశ్వములోని మూలమూలలో పరమాత్మ అవతరణయొక్క దివ్య సందేశమును ఇచ్చి అందరికీ ముక్తి-జీవన్ముక్తుల వారసత్వముయొక్క జన్మసిద్ధ అధికారమును ఇప్పించాలని ఇప్పుడు బాప్‌దాదా కోరుకుంటున్నారు. ఇందుకొరకు ఇప్పుడు మీరందరుకూడా అన్ని సేవలలో క్రొత్త-క్రొత్త ప్రణాళికలను తయారుచేసి, సదా ఉల్లాస-ఉత్సాహాలద్వారా నలువైపుల సందేశమును ఇచ్చే సేవనైతే తప్పకుండా చేస్తారు. నేనుకూడా నిన్న బెహరిన్‌నుండి వచ్చాను, అక్కడకూడా చాలా మంచి సేవలు జరుగుతున్నాయి.

ఇక్కడ ఇప్పుడు ఈస్టర్న్, తమిళనాడు, నేపాల్ జోన్‌లకు చెందిన వేలాది సోదరీ సోదరుల కోలాహలము ఏర్పడి ఉంది. ప్రియమైన అవ్యక్త బాప్‌దాదాకూడా పిల్లలను కొద్ది సమయములోనే తమ శక్తిశాలీ దృష్టి మరియు దివ్య వరదానాలతో నిండుగా చేసేస్తారు. సంగమములోని ఈ మనోహరమైన సమయములో నా పిల్లలు అని పరమాత్ముడు అంటే, నా బాబా అని పిల్లలు అంటారు, దీనిద్వారాకూడా ఎంతటి అచల్, అడోల్ సహయోగీ స్థితి తయారవుతుంది! పిల్లలూ, ఏదైతే గడిచిపోయిందో దాని చింతన చెయ్యకండి మరియు భవిష్యత్తుపై ఎటువంటి ఆశలూ పెట్టుకోకండి అని బాబా పక్కా చేయించారు. సహయోగులుగా అయ్యి నడవండి. మధురమైన బాబా మనకందరికీ అతీతంగా మరియు ప్రియంగా ఉండే చాలా మంచి కానుకను ఇచ్చారు. ధైర్యము పిల్లలది-సహాయము తండ్రిది, ఇదే జీవితము, సత్యమైన హృదయమును చూసి సాహెబ్ సంతోషిస్తారు. చేయించేవారు నా సహచరుడు, నేను కేవలము సాక్షీగా అయ్యి ప్రతి ఆత్మ పాత్రను అర్థం చేసుకుంటూ అందరికీ గౌరవమును మరియు స్నేహమును ఇచ్చే రికార్డును మంచిగా పెట్టుకోవాలి. నా భాగ్యము అనుసారంగా ఎప్పుడుకూడా నాకు ఇది కావాలి అన్న కోరికకూడా తలెత్తదు. బాబా మొదటినుండీ ఇదే నేర్పించారు, పిల్లలూ, అన్ని రోగాలకూ మందు – ఎప్పుడూ ఎవ్వరినుండీ దుఃఖాన్ని తీసుకోకండి, ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వకండి. అందరికీ శాంతి, ప్రేమ మరియు సంతోషములు లభించేటటువంటి కర్మలనే చేసినట్లయితే దానికి రెస్పాండ్‌గా నా లోపల అశాంతి రాజాలదు.

సమయము అనుసారంగా ఇప్పుడు ప్రతి ఒక్కరూ నాలుగు సబ్జెక్టులలో ఫుల్ అటెన్షన్‌ను ఇవ్వాలి. పిల్లలూ, ఏది చెయ్యాలనుకుంటారో దానిని ఇప్పుడే చెయ్యండి, రేపు అనేదానిని ఎవరు చూసొచ్చారు, దీనిద్వారా చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి మరియు అందరి స్నేహము, ప్రేమ, సకాశ్‌కూడా లభిస్తూ ఉంటాయి అని బాబా అంటారు. ఎవరైతే నవ్వుతూ, ఆడుతూ ఉంటారో అటువంటివారిని అందరూ చాలా ప్రేమతో ఒడిలోకి తీసుకుంటారు. గోప గోపికలైన మనందరి ప్రేమ మురళిపై ఉంది, బాబా మురళిని ఒక్కరోజుకూడా మిస్ చెయ్యకూడదు. మురళీద్వారానే బాబాయొక్క ఆత్మిక ప్రేమ ప్రతిబింబిస్తుంది. నేను బాబానుండి ఏ భాసననైతే తీసుకున్నానో దానిని అందరూ అనుభవము చెయ్యాలన్నదే నా భావన. ఆశీర్వాదాలనుకూడా అడగవద్దు కానీ కర్మలు ఎలా ఉండాలంటే సదా నవ్వుతూ ఉండండి. మీ మందహాసాన్ని చూసి ఇతరులుకూడా సంతోషపడిపోవాలి. నా మధురాతి మధురమైన చెలులు, సోదరులు, సోదరీలారా, చెప్పండి, సదా ఇటువంటి ఆత్మిక స్నేహముతో కూడిన సకాష్‌ను తీసుకుంటూ అమితానందపు అనుభవమును చేస్తారు కదా! అచ్చా!

అందరికీ చాలా చాలా హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు మహా శివరాత్రికి కోటానుకోట్ల అభినందనలు !!!

ఈశ్వరీయ సేవలో,

బి.కె.జానకి

# అవ్యక్త ప్రేరణలు

## “దృఢత అనే తాళపుచెవిద్వారా సఫలతామూర్తులుగా అవ్వండి”

1. బ్రహ్మాబాబా దృఢ సంకల్పముద్వారా ప్రతి కార్యములో ఏవిధంగా సఫలతను ప్రాప్తి చేసుకున్నారో, దృఢతయే సఫలతకు ఆధారముగా చేసుకున్నారో అలా ఫాలో ఫాదర్ చెయ్యండి. ఈ ఆలోచన అయితే ఉంది, చెయ్యాలనుకుంటున్నాను.... అని అప్పుడప్పుడూ ఎవరైతే అంటుంటారో, దానిని దృఢ సంకల్పము అని అనరు. దృఢ సంకల్పము అనగా చెయ్యాల్సిందే, జరగాల్సిందే. “అయితే” అన్న మాట ఉండదు. అవ్వాలి అని కాదు, అవ్వాల్సిందే. ఇటువంటి లక్ష్యమును పెట్టుకున్నట్లయితే బ్రహ్మాబాబా సమానంగా నంబర్‌వన్‌గా అయిపోతారు.
2. దృఢతయే సంపూర్ణతను సమీపంగా తీసుకువస్తుంది. ఆలోచించారు, ప్లాన్ తయారుచేసారు, కానీ ప్రాక్టికల్‌గా చెయ్యటంలో ఏదైనా పరిస్థితి ఎదురుగా వచ్చినట్లయితే చెయ్యాల్సిందే అని సంకల్పములో దృఢతను తీసుకురండి. ఇటువంటి దృఢత ఉన్నట్లయితే ప్లాన్ ప్రాక్టికల్ అయిపోతుంది. స్వయానికికూడా ఏ విషయములో అయితే కష్టము అని అనుకుంటారో దానిని సహజముగా అనుభవము చెయ్యగలరు, కేవలము ప్రశ్నార్థకమును సమాప్తము చెయ్యండి. దృఢత సఫలతకు తాళపుచెవి, దీనిని ఉపయోగించండి.
3. సఫలతా సితారల లక్షణము – సఫలత అనేకసార్లు జరిగింది మరియు ఇప్పుడుకూడా సఫలత లభించనే లభిస్తుంది అని వారి ప్రతి సంకల్పములో ఇదే దృఢత ఉంటుంది. అవ్వాల్సింది, అవుతుందా–అవ్వదా......ఇటువంటి ఆలోచనలు స్వప్నములోకూడా ఎప్పుడూ వారి స్మృతిలోకి రావు. మాకు సఫలత జరగనే జరుగుతుంది అని వంద శాతము వారిలో నిశ్చయము ఉంటుంది. వారి మాటలలో మేము ఈశ్వరీయ సంతానము వారిమి అన్న నషా అనగా ఈశ్వరీయ నషా కనిపిస్తుంది.
4. లగనమనే అగ్నిని రాజెయ్యటానికి యుక్తి లేక కర్రపుల్ల – దృఢత. దృఢత అనగా చచ్చినా, పోయినా ఏమైనాగానీ చెయ్యాల్సిందే. చెయ్యాలనైతే అనుకుంటున్నాను, జరగాలి, చేస్తూనే ఉన్నాను, అయిపోతుందిలే. అటెన్షనైతే ఉంటుంది.....ఇలా ఆలోచించటము అనగా ఆరిపోయి ఉన్న కర్రపుల్ల అని అర్థము, కనుక అగ్ని ప్రజ్వలితమవ్వదు. కనుక సంకల్పమనే బీజమును దృఢత అనే సారముద్వారా సంపన్నంగా తయారుచేసినట్లయితే సఫలత లభించే తీరుతుంది.
5. జ్ఞాన సంపన్నులైన కారణంగా ఇది జరగాలి అని నిర్ణయము తీసుకుంటారు కానీ ఒకవేళ అది జరగనట్లయితే అందుకు కారణము – దృఢతలో లోపము. సంకల్పములలో దృఢతను తీసుకురావటంద్వారా ప్రత్యక్షఫలము వెలువడుతుంది. పరివర్తన తీసుకువచ్చి సఫలంగా అవ్వవలసింది – ఇదే దృఢ సంకల్పము. సఫలతామూర్తులు వచ్చినట్లయితే నేను వారి కంఠహారంగా అవుతాను సఫలత మిమ్మల్ని ఆహ్వానిస్తుంది.
6. ఎవరైతే జ్ఞానసంపన్నులో అనగా ఎవరిలో అయితే లైట్ మరియు మైట్, రెండూ ఉంటాయో వారు ఎప్పుడూ మాయతో ఓడిపోజాలరు. ఓడిపోవటానికి కారణము – సంకల్పాలలో దృఢతా లోపము. ఇది చేస్తాము అని ఆలోచన చేస్తారు కానీ దృఢత లేని కారణంగా ఆలోచించటము మరియు చెయ్యటములో అంతరము వస్తుంది. సంకల్పములో దృఢత ఉన్నట్లయితే ఆలోచించటము మరియు చెయ్యటము రెండూ సమానంగా అయిపోతాయి. ఈ రెండింటిలో సమానతయే తీవ్ర పురుషార్థము.
7. దిల్‌వాడా మందిరములో ప్రతి గదిలోనూ దేని విశేషత దానిదిగా ఉంది, ప్రతి ఒక్క గది డిజైన్ వేరు వేరుగా ఉంది కనుక ఈ మందిరము అన్ని మందిరాలకంటే వేరైనది. మూర్తులు ఇతర మందిరాలలోకూడా ఉంటాయి కానీ ఈ మందిరములో ఎక్కడకు వెళ్ళినా, ఎక్కడ చూసినా విశేష నైపుణ్యము ఉంది. అలా ఈ చైతన్య దిల్‌వాడా మందిరములోకూడా ఎవరిని చూసినా, వారిలో ఇతరులకంటే ఎక్కువగా విశేషమైన విశేషత కనిపించాలి. ఇటువంటి విశేషతా సంపన్నులుగా అయ్యేందుకు దృఢతను ధారణ చెయ్యండి.
8. దృఢత సఫలతను తీసుకువస్తుంది, ఎక్కడ దృఢత ఉంటుందో అక్కడ సఫలత ఉండనే ఉంటుంది. సేవలలో ఎప్పుడూ చింతాక్రాంతులుగా అవ్వకూడదు ఎందుకంటే ఇది అవినాశీ తండ్రి అవినాశీ కార్యము. సఫలతకూడా

అవినాశిగా ఉండవలసిందే. సేవ ఫలము ఉండదు, అనే మాటే ఉండజాలదు. కొందరు అదే సమయములో వెలువడుతారు, కొందరు కొద్ది సమయము తరువాత వెలువడుతారు కనుక ఎప్పుడుకూడా బలహీన సంకల్పాలను చెయ్యవద్దు.

9. శక్తిశాలీ ఆత్మ సదా దృఢత అనే తాళపుచెవికి అధికారిగా అయిన కారణంగా సఫలతా ఖజానాకు యజమానిగా అనుభవము చేస్తారు. సదా సర్వ ప్రాప్తులు అన్న ఊయలలో ఊగుతూ ఉంటారు. తమ శ్రేష్ఠ భాగ్యమునకు చెందిన గీతమును సదా గానము చేస్తూ ఉంటారు. సదా ఆత్మికనషాలో ఉన్న కారణంగా పాత ప్రపంచపు ఆకర్షణనుండి సహజంగానే దూరంగా ఉంటారు.

10. ఒకవేళ ఏ సంకల్పమునైనా ప్రతిరోజూ రివైజ్ చేస్తూ ఉన్నట్లయితే, దేనినైనా అదేపనిగా అనుకుంటూ ఉన్నట్లయితే అది దృఢమైపోతుంది. అలా ఏ సంకల్పమునైతే చేస్తారో దానిని వదిలేయవద్దు, ప్రతిరోజూ ఆ సంకల్పమును రివైజ్ చేసుకుంటూ దృఢంగా చేసుకున్నట్లయితే మరల ఈ దృఢత కార్యములో ఎల్లప్పుడూ పనికొస్తుంది. కనుక చేసిన సంకల్పమును ప్రతిరోజూ రివైజ్ చేసుకోండి మరియు ప్రతిరోజూ బాబా ముందు రిపీట్ చేసినట్లయితే అది దృఢంగా మారిపోతూ ఉంటుంది మరియు సఫలతకూడా సహజంగా లభిస్తుంది.

11. పురుషార్థము చేస్తాములే, చూస్తాములే..... ఇలా ఉండకూడదు. చెయ్యాల్సిందే, ఎందుకంటే దృఢత సఫలతకు తాళపుచెవి. ఇది ఎటువంటి తాళపుచెవి అంటే ఏ ఖజానా కావాలంటే ఆ సంకల్పము చేసారు మరియు ఖజానా దొరికేసింది. ఈ తాళపుచెవిని సదా తోడుగా పెట్టుకోవటము అనగా సదా సఫలతను పొందటము. బ్రాహ్మణ జీవితములో జన్మ తీసుకోవటంతోనే ఈ ప్రమాణమును చేసారు కదా – తోడుగా ఉంటాము, తోడుగా నడుస్తాము. ఈ ప్రతిజ్ఞకూడా దృఢంగా, స్థిరంగా చేసింది కదా! ఎక్కడ దృఢత ఉంటుందో అక్కడ సఫలత ఉంటుంది. దృఢత తక్కువగా ఉన్నట్లయితే సఫలతకూడా తక్కువగానే ఉంటుంది.

12. ఎటువంటి విషయము ఉన్నా, అందులో సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు సంకల్పాలలో దృఢత మరియు సంగఠనలో స్నేహము కావాలి. దృఢత బంజరుభూమిలోకూడా ఫలాలు వచ్చేటట్లుగా చెయ్యగలదు. ఈరోజులలో సైన్స్‌వారు ఇసుకలోకూడా ఫలాలను పండించే ప్రయత్నము చేస్తున్నారు. అటువంటప్పుడు సైలెన్స్‌శక్తి దేనినైనా ఎందుకని చెయ్యలేదు! ఏ ధరణికైతే స్నేహమనే నీరు లభిస్తుందో అక్కడ ఫలాలు పెద్దవిగా కూడా ఉంటాయి మరియు రుచికరంగానూ ఉంటాయి.

13. దృఢ సంకల్పము ఎప్పుడైనా సఫలతను పొందకుండా ఉండటము – ఇది జరగజాలదు. ఇక్కడైతే -------అని ఎప్పుడైనా ఒకవేళ కాస్త అయినా చింతాక్రాతులైనట్లయితే, మీ ఈ చిన్న బలహీన సంకల్పము సేవలోకూడా తేడాను తీసుకువస్తుంది. దృఢత అనే నీటిని పోసినట్లయితే ఫలాలు త్వరగా వెలువడుతాయి. దృఢతయే సఫలతను తీసుకువస్తుంది.

14. తపస్య అనగా దృఢతా సంపన్న అభ్యాసము. సాధారణమును తపస్య అని అనరు. కనుక ఇప్పుడు తపస్య కొరకు సమయము ఇస్తున్నారు. ఈ సమయము మీ బహుకాలములో జమ అయిపోతుంది. ప్రేమకు గుర్తు – ఏది చెప్పారో దానిని చేసి చూపించటము. మేము చెయ్యకపోతే ఎవరు చేస్తారు, మేము చెయ్యాల్సిందే, అవ్వాల్సిందే అని ప్రతి ఒక్కరూ ఇలానే ఆలోచించాలి. కల్ప కల్పపు ఆటను గెలవాల్సిందే. ఫస్ట్ డివిజన్‌లో రావాలంటే ఈ దృఢతను ధారణ చెయ్యాలి.

15. ప్రోగ్రామ్ ప్రమాణంగా ప్రోగ్రెస్ చెయ్యద్దు, మనస్ఫూర్తిగా ప్రోగ్రెస్ ఉండాలి. మనసుయొక్క ఉత్సాహముతో ప్రోగ్రెస్ భట్టీ ఉండాలి, ఇందుకొరకు స్వయం దృఢ సంకల్పమును చెయ్యండి. నేను మారాలి, నేను 'హే అర్జున్' గా అవ్వాలి. మాస్టర్ బ్రహ్మాగా అవ్వాలి అని దృఢతను పెట్టండి. తపస్య అనగా ఇటువంటి ఏకాగ్రత మరియు దృఢత.

16. ఒకవేళ మనస్సు, బుద్ధి ఏమాత్రమైనా విచలితమైనట్లయితే దానిని దృఢతద్వారా ఏకాగ్రము చెయ్యండి. చెయ్యాల్సిందే, జరగాల్సిందే. ఈ బలహీనతలన్నింటినీ తపస్య అనే యోగాగ్నిలో భస్మము చెయ్యండి. ఎటువంటి పరిస్థితులు ఉన్నాగానీ పర-స్థితి స్వ-స్థితిని కదిలించలేకపోవాలి – దృఢ ప్రతిజ్ఞ అని దీనినే అంటారు. ఎట్టి పరిస్థితులలోనూ ఓటమి ఉండకూడదు, కనుక 'దృఢత' అన్న మాటకు అండర్‌లైన్ చెయ్యాలి.